నిజామాబాద్ | కామారెడ్డి

వార్త

# పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు : సభాపతి

**బాన్సువాడ, నవంబర్ 22, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని మంగళవారం సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూరు మండలం బరంఎడ్గి గ్రామంలో జరిగిన శంకుస్థాపన, ప్రారంభోత్సవాల అభివృద్ధి కార్యక్రమాలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి. పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, గ్రామస్థులు. ఈసందర్భంగా జరిగిన గ్రామ సభలో స్పీకర్ పోచారం మాట్లాడుతూ. పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రం లో ప్రభుత్వ పథకాలు అందరికీ అందుతున్నాయి. దేశంలో మన తెలం గాణ రాష్ట్రంతో పాటుగా ఇంకా 28 రాష్ట్రాలు ఉన్నాయి. కానీ రైతు బంధు, కళ్యాణలక్ష్మీ వంటి పథకాలు ఎక్కడా లేవు. కేసీఆర్ స్వయంగా రైతు. అందుకే రైతుల కష్టాలు తెలిసి రైతుబంధు పథకాన్ని ప్రారంభించారు. గతంలో వానాకాలం వచ్చిందంటే వ్యవసాయం చేయడానికి రైతులు ప్రవేటు వ్యాపారుల వద్ద వడ్డీకి అప్పులు తెచ్చేవారు. ఈ బాధలు తప్పించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు పథకం ద్వారా ఎకరాకు ఏడాదికి పదివేల రూపాయలు ఇస్తున్నారు. దేశంలో రైతులు చనిపోతే ఎక్కడ కూడా రూపాయి ఇవ్వడం లేదు, కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే రూ. 5 లక్షలు ఆ కుటుంబానికి అందుతున్నాయి. ఉచిత విద్యుత్తు వద్దు మీటర్లు పెట్టాలని కేంద్రం రాష్ట్రాన్ని అడిగితే, ముఖ్యమంత్రి కేసీఆర్ ఒప్పుకోలేదు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేస్తుంది. రైతులకు కులం, మతం, ప్రాంతం లేదు. రైతులను కాపాడుకోవడానికే ఈ పథకాలు. రైతులు తలెత్తుకుని తిరగాలి. గతంలో కరంటు కోసం రైతులు, తాగునీటి కోసం మహిళలు ధర్నాలు చేసేవారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఆ రెండు ఇబ్బందులు పోయాయి. మిషన్ భగీరథ పథకం ద్వారా





ఇంటింటికి త్రాగునీరు అందుతుంది. రాష్ట్రంలో కోటి ఇళ్ళకు నళ్ళాల ద్వారా త్రాగునీరు అందుతుంది దేశంలో అత్యధికంగా 48 లక్షల మంది పేదలకు ఆసరా పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఆసరా పెన్షన్ల కోసం నెలకు రూ. 1,250 కోట్ల చొప్పున ఏడాదికి రూ. 15,000 కోట్ల ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్న పెన్షన్ రూ. 2016 మరియు వికలాంగులకు ఇస్తున్న రూ. 3016 దేశంలోనే అత్యధికం. దేశ ప్రధాని స్వంత రాష్ట్రం గుజరాత్ లో పెన్షన్ వృద్దులకు కేవలం రూ. 750 మాత్రమే. పక్కనున్న మహారాష్ట్ర, కర్ణాటక లలో రూ. 600. మన కంటే పెద్ద రాష్ట్రాలు అయిన గుజరాత్ లో కేవలం 12.40 లక్షల మందికి, మహారాష్ట్ర లో 31.50 లక్షల మందికి మాత్రమే పెన్షన్లు ఇస్తున్నారు. పేదలు, అర్హులైన వారికి మాత్రమే పెన్షన్లు మంజూరు అవుతాయి. బాన్సువాడ నియోజకవర్గానికి రాష్ట్రంలో అత్యధికంగా పదివేల రెండు పడకల గదుల ఇళ్ళు మంజూరు అయ్యాయి. త్వరలోనే మూడు లక్షల రూపాయల పథకం వస్తుంది. అర్హులైన వారందరికీ ఇల్లు మంజూరు చేయిస్తాను. కేసీఆర్ కిట్లతో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు భారీగా పెరిగాయి. గర్భిణీ స్త్రీలు, శిశువుల కోసం బాన్సువాడ లో రూ. 20 కోట్లతో మాతా–శిశు ఆసుపత్రిని నిర్మించి సేవలు అందిస్తున్నాం. ఎక్కువగా సహజ ప్రసవాలు జరుగుతున్నాయి. మాతా – శిశు ఆసుపత్రి ఏర్పాటుతో బాన్సువాడ ప్రాంతంలో ప్రవేటు హాస్పిటల్ లు తగ్గిపోయాయి. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీళ్లు నిజాంసాగర్ ప్రాజెక్టు లోకి వస్తున్నాయి. ఏటా రెండు పంటలకు పుష్కలంగా సాగునీరు అందుతుంది. బాన్సువాడ నియోజకవర్గంలోని మెట్ట ప్రాంతాలకు సాగునీరు అందించడానికి రూ. 120 కోట్లతో సిద్దాపూర్ రిజర్వాయర్, రూ. 106 కోట్లతో జాకోర–చందూరు ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తున్నాం. ఈ మధ్య ఒకాయన రాష్ట్ర ముఖ్యమంత్రి కూతురును మాటలు అన్నాడు. ఆడబిడ్డను అలాంటి మాటలు అనవచ్చా? నోరు అదుపులో పెట్టుకోవాలి. కేంద్రం దేశంలో కొత్తగా 150 మెడికల్ ఏర్పాటు చేస్తే తెలంగాణ రాష్ట్రానికి ఒక్కటి కూడా ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్రంపై ఎందుకు వివక్ష.

## పోడు భూములపై గ్రామసభ



**నస్రుల్లాబాద్, నవంబర్ 22, ప్రభాతవార్త**

మండల పరిధిలో బొప్పాస్పల్లి తాండలో మంగళవారం రెవెన్యూ అధికారులు పోడు భూములపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన రైతులందరికీ సర్వే నిర్వహించి పోడు భూములు అందజేస్తామని అన్నారు అనంతరం గ్రామస్తులకు పోడు భూములపై అవగాహనకల్పించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బావయ్య ,ఎంపీడీవో సుబ్రహ్మణ్యం ,ఆర్ ఐ హనుమాన్లు ,ఫారెస్ట్ ఆఫీసర్స్, గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ఇంఛార్జీగా కాశీనాథ్ పటేల్

**మద్నూర్, ప్రభాతవార్త**



మద్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ ఓటరు జాబితాను ఇంచార్జ్ కొండ గంగాధర్ సోమూర్ కాశినాథ్ పటేల్ ఇంచార్జ్ గా నియ మితులైయరు మద్నూర్ సర్పంచ్ దరస్వార్ సురేష్. ఉపసర్పంచ్ బి విఠల్ను జాబితా ప్రక్రియను అందజేశారు..ఈ విదంగా సర్పంచ్ మాట్లాడుతూ మద్నూర్లో ఓటర్స్ 6225 ఉండగా 100మంది ఓటర్లకు ఒక కార్యకర్తగా నియమించాగా 62 మంది కార్యకర్తలను నియమించవాల్సి ఉంటుందానారు.ఈ కార్యక్రమంలో కంచిన్ వార్ హన్మాండ్లు. యుసురేష్. రచ్చ కుశల్. పాంచాలి గోపి. తులసి రామ్. టి రాజు. దేవి దాస్. పాషా బాయ్. టి అర్ ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## యాసంగి సాగు పంటలపై సూచనలు

**మద్నూర్, ప్రభాతవార్త**

మద్నూర్ మండలం పెద్ద శక్కర్గా గ్రామంలో రైతు వేదిక యందు యాసంగిలో సాగు చేస్తున్న పంటలపై రైతులకు మండల వ్యవసాయ అధికారి రాజు సూచనలు చేయడం జరిగినది. ముఖ్యంగా శనగ పంటలో ఎండు తెగులు గమనించడం జరిగింది. అయితే ప్రత్యేకంగా ఎండు తెగులు నివారణకు ఏటువంటి పిచికారి మందులు పనిచేయవు. కానీ విత్తుకొనేటపుడు ట్రైకోదర్మ విరిడీ అనే జీవ శిలింధ్ర నాసినితో విత్తన శుద్ధి చేసుకొని విత్తుకోవాలి. అలాగే పంట మార్పిడి చేసుకోవాలి, మేలైన రకాలను ఎన్నుకోవాలి. విత్తన శుద్ధి చేయని రైతులు ట్రైకోదర్మ విరిడి నీ పశువుల ఎరువులతో కలిపి రెండు రోజులు మాగిన తర్వాత పొడిగా చేసి శనగ పొలంలో చల్లుకొని ఎండు తెగులు నివారించుకోవచ్చు లేదా కాపర్ ఆక్సిక్లోరైడ్ 3గ్రాములు లీటర్ నీటిలో కలిపి మొక్క మోదళ్ల దగ్గర పిచికారి చేసుకోవాలి. అలాగే రైతులు యాసంగిలో సాగు చేస్తున్న పంటలను మి



మి గ్రామ ఏఈఓ ల దగ్గర యే యే పంటలు సాగు చేశారో నమోదు చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో మద్నూర్ సొసైటి వైస్ చైర్మన్ శంకర్ రావు, %ఖువశీ% బాజన్న, రైతు బంధు సభ్యులు రమేష్ దేశాయ్ , ఐకేపీ సభ్యులు , గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి సన్మానం

**బిక్కనూర్, ప్రభాతవార్త:**



మండలంలోని పెద్దమల్లారెడ్డిలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి,అలాగే జానకంపేట్ లో నిర్వహించిన ఉమ్మడి జిల్లాల ఎన్సిసి శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామానికి చెందిన చంద్రలేఖ అనే విద్యార్థినిని మంగళవారం గ్రామానికి చెందిన విక్టరీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్క రించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు జంగ బోయిన స్వామి, ఉపాధ్యక్షులు బుద్దరవి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజు, కోశాధికారి బుద్ద ఆంజనేయులు కార్యదర్శి గులపర్తి రాజేందర్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ సేవలపై కళాబృందం అవగాహన

**ఆర్మూర్: ప్రభాతవార్త:**



ఆలూరు మండలంలోని మచ్చర్ల గ్రామంలో ఆర్టీసీ అందిస్తున్న సేవలపై కళాబృందం సభ్యులు మంగళవారం ప్రజలకు అవగాహన కల్పించి వివరించారు. ఆర్టీసీ సంస్థ అందిస్తున్న రాయితీలను, పాసులను, పథకాలను పాటల రూపంలో నాటికల ద్వారా కళాబృందం సభ్యులు ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా ఆర్టీసీ బస్సులను తక్కువ ధరకే కిరాయికి తీసుకోవాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షిత ప్రయాణం సాధ్యమని ఆర్టీసీకి ప్రజలందరూ అండగా ఉండాలని కళాబృందం సభ్యులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం డిపో మేనేజర్ కవిత, చిన్నారెడ్డి గంగారెడ్డి, బృందం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం, స్పీకర్ చిత్రపటాలకు పాలాభిషేకం

**చందూర్, ప్రభాతవార్త**

చందూర్ మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు నుండి కెనాల్ వరకు రోడ్డు వెడల్పు పనులు మరియు డబుల్ రోడ్డు పనులకు 3కోట్ల రూపాయలను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి గార్ల చిత్రపటాలకు సర్పంచ్ కర్లం సాయ రెడ్డి గారి ఆధ్వర్యంలో మంగళవారం రోజున అంబేద్కర్ చౌరస్తా నందు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వము ప్రజల జీవన విధానం మెరుగు పరచడానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, పింఛన్లను, లిఫ్ట్ ఎతిపోతల పథకం, పాఠశాల అదనపు గదులకు, రోడ్లకు, కుల సంఘాల భవనాలకు, సొసైటీ భవనం, గ్రామపంచాయతీ భవనం మరియు కమ్యూనిటీ హాలు నిర్మాణాలు లాంటి పనులకు కోట్ల రూపాయలను మంజూరు చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



పాక్స్ అధ్యక్షుడు మాధవరెడ్డి, అన్ని కులాల సంఘాల పెద్దలు, పంచాయతీ వార్డు సభ్యులు, తెరాస నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వృద్ధురాలు మృతి

**బిక్కనూర్, ప్రభాతవార్త:**



మండలంలోని భాగిర్తి పల్లి గ్రామానికి చెందిన బుధవ్వ (70) విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంట్లో ఉన్న సజ్జపై సర్ఫ్ ప్యాకెట్ తీసు కునేందుకు వెళ్లిన భుద్వ్వకు అక్కడ తేలిన వైర్లు ఉండడంతో విద్యుత్ ఘాతానికి గురైంది. వెంటనే చికిత్స నిమిత్తం కామారెడ్డి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు

## అనుమతులు లేకుండా అడ్మిషన్‌లు తీసుకున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

**ఆర్మూర్, ప్రభాతవార్త:**



జిల్లాలో ఆరు ప్రైవేట్ జూని యర్ కళాశాలలకు ప్రభుత్వం అనుమతి నిరాకరిం చిందని దీంతో ఆయా కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా ఉందని సంబంధిత జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని జిల్లా డి.ఐ.ఓ రఘు రాజ్ కు వినతి పత్రం సమర్పించారు. మంగళవారం టివియువి రాష్ట్ర కో ఆర్డినేటర్ రమావత్ లాల్ సింగ్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జైత్రాం రాథోడ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో క్రిసెంట్ కళాశాల, బోధన్ లోని మాస్టర్స్, చైతన్య, స్టాండర్డ్ జూనియర్ కళాశాల, నవిపెట్ లో నవోదయ, ఆర్మూర్ విజేత కళాశాలలకు ఈ ఏడాది ఇంటర్మీడియట్ బోర్డు అనుమతి ఇవ్వలేదు అన్నారు. అయితే ఈ ఆరు కళా శాలలో ఇప్పటికే 1,000 మంది విద్యార్థులు చేరారు. ఇంటర్ అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల 27వ తేది వరకు చివరి తేదీ విధించారని దీంతో ఇతర కళాశాలల్లో చేరే అవ కాశం కూడా లేదని , అనుమతి లేని కళాశాలలు అడ్మిషన్లు చేసుకుంటున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది అనుమతి నిరాకరించిన కళాశాలలకు అనుమతి లేకుండా అడ్మి షన్లు చేసిన కళాశాలల యాజమాన్యాలపై కఠినచర్యలు తీసుకోవాలి అన్నారు. అలాగే అనుమతి లేని అడ్మి షన్లు చేసిన కళాశాలలో పొందిన విద్యార్థులకు పక్కన ఉన్న ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్ చెయించాల్సిందిగా డిమాండ్ చేశారు. విద్యార్థులకు అనుమతి లేని కళాశాలలో అన్యాయం జరిగితే ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఎంఆర్ఓకు వినతి



**బిచ్కుంద, ప్రభాతవార్త**

అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ బిచ్కుంద శాఖ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విభాగ్ మహిళా కన్వీనర్ సారిక మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 3860 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ ని వెంటనే విడుదల చేయాలని లేనియెడల అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉద్యమాలు చేస్తుందని తెలంగాణ ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది. ఏదైతే ఫీజు రియంబర్స్మెంట్ ఉందో అది విద్యార్థుల యొక్క ప్రథమకు అది విద్యార్థుల సొమ్ము కాబట్టి అది ఆపే అధికారం మీకు లేదని కావున వెంటనే దీని పైన స్పందించి విద్యార్థుల యొక్క ఫీజులను అతి త్వరలో చెల్లించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముప్పిడి వెంకట్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ అనిల్ నాగరాజ్ సునీత పాల్గొన్నారు.

## 'దేశంలో జన్మించినందుకు ప్రతి ఒక్కరూ గర్వించాలి'





**బోధన్, నవంబర్22 ప్రభాతవార్త :**

భారత దేశంలో జన్మించినందుకు ప్రతి భారతీయుడు గర్వించాలని సామాజిక సమరతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇందూర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ యువతి యువకులతో నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ యువ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ ప్రధాన వక్తగా హాజరై మాట్లాడుతూ శతాబ్దాల దాస్య విముక్తి కోసం పోరాడి అనేకమంది దేశ భక్తులు ప్రాణార్పణ చేయడంతో 1947 ఆగష్టు 15 న భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రజలందరు స్వాతంత్ర్య అమృతోత్సవాలను జరుపుకుంటుంటే, తెలంగాణ తో పాటు మహారాష్ట్ర, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలు మాత్రం స్వాతంత్రానికి పాలుపోలేదని వాపోయారు. స్వాతంత్ర్య భారతంలో హైదరాబాద్ సంస్థానాన్ని కలపకపోగా, ఇక్కడి ప్రజలపై ఎన్నో ఆకృత్యాలు జరిపిన ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ ను భారత మొదటి హోం మంత్రి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ హైదరాబాద్ సంస్థానంపై దండెత్తి, నిజాం మెడలు వంచి సెప్టెంబర్17 1948 లో సంస్థాన ప్రజలకు స్వాతంత్ర్యం అందించడం జరిగిందన్నారు. కాబట్టి సంస్థాన ప్రజలు సెప్టెంబర్ 17న నిజమైన అమృతోత్సవాలను జరుపుకోవడం జరుగుతుందన్నారు. 2022 సెప్టెంబర్ 17 నుండి 2023 సెప్టెంబర్ 17 వరకు అమృతోత్సవాలు నిర్వహిస్తున్నాట్లు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రం తో పాటు, ఆర్మూర్, బోధన్‌లలో యువ సమ్మేళనం నిర్వ హించినట్లు పేర్కొన్నారు. ప్రపంచంలోనే భారత దేశానికి గొప్ప చరిత్ర ఉందని కొనియాడారు. రాబోయే రోజుల్లో భారత దేశం ప్రపంచ శక్తిగా ఎదుగుతుందన్నారు. కార్యక్రమం ప్రారంభించేందుకు ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం గావించి వందేమాతరం గీతాలాపన చేశారు. అనంతరం చిన్నారులు సహస్ర, వేదిక లతో ఏర్పాటు చేసిన కూచిపూడి నృత్యం విశేషంగా ఆకట్టుకుంది. వేదికపై ఆర్ఎస్ఎస్ బోధన్ ప్రచారక్ గణేష్ కులకర్ణి, అమృతోత్సవ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ లు వున్నారు. ఈ కార్యక్రమంలో మేడపాటి ప్రకాష్ రెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీధర్, సంతోష్, యోగేష్, అంకు మహేష్, హరి, వాసు, పట్టణంలోని లోని వివిధ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఆర్మూర్: ప్రభాత వార్త:**



ఆర్మూర్ మండలంలోని ఫతే పూర్ గ్రామంలో ఆర్మూర్ ఎమ్మె ల్యే, పియుసి చైర్మన్, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి మంజూరు చేయించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు సర్పంచ్ కొత్తపల్లి లక్ష్మీ లింబాద్రి, మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డికి, టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డిలకు లబ్ధిదారుల తరఫున సర్పంచ్ కొత్తపల్లి లక్ష్మి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ హన్మాండ్లు, టీఆర్ఎస్ నాయకులు వజ్రం రెడ్డి, సోదరు రెడ్డి, సదాశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలి

**నిజాంసాగర్ ప్రభాతవార్త:**

గ్రామాలలోని టిఆర్ఎస్ పార్టీ బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సాదుల సత్యనారాయణ, సిడిసి చైర్మన్ గంగారెడ్డి అన్నారు. మంగళవారం నిజాంసాగర్ మండలంలోని గాలిపూర్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. 100 మంది ఓటర్లకు ఒక టిఆర్ఎస్ కార్యకర్తను ఎంపిక చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు క్లుప్తంగా వివరించాలన్నారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి , రైతు బీమా, రైతు బంధు, ఆరోగ్య లక్ష్మి,102 అంబులెన్స్, ఆసరా పెన్షన్లు తదితర సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. టిఆర్ఎస్ కార్యకర్తలు అందరు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. టిఆర్ఎస్ పార్టీ ఆదేశాలను కార్యకర్తలు తూచ తప్పకుండా పాటిస్తూ బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎంసి కమిటీ చైర్మన్ గంగారాం, నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలి

**బోధన్, నవంబర్22 ప్రభాతవార్త :**



విద్యార్థులు న్యాయ వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి రవి కుమార్ సూచించారు. మంగళవారం బాన్సువాడ నియోజ కవర్గం చందూర్ మండలంలోని తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు బోధన్ పట్టణంలోని కోర్టు సముదాయాల భవనాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి రవి కుమార్ న్యాయస్థానాల పనితీరు, న్యాయ వ్యవస్థ గురించి పలు విషయాలు తెలియజేశారు. విద్యార్థులు అదనపు జూనియర్ సివిల్ జడ్జి హాలును సందర్శించి విచారణలు ఏ విధంగా నడుస్తాయో తెలుసు కున్నారు, ఈ సందర్భంగా న్యాయవాదులు గోపాల్ రెడ్డి, శ్యామ్ రావు, హనుమంత్ రావు, గిరిధర్ రాజు, దత్తాత్రి రావు, ఎజిపి నందకుమార్, మహ్మద్ మహమూద్, కలీం, ఆరిఫుద్దీన్, ఎజాజ్ హైమద్, నిజామాబాద్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రం గణపతిలు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సుధీర్ కుమార్, న్యాయ వాదులు తర్ల శంకర్, బాణావత్ రమేష్, డాక్టర్ సమ్మయ్య, పాల్గొన్నారు.